

అమర్‌రహే..!



ఏచూరికి అశ్రునివాళి

ఉమ్మడి చిత్తూరు జిల్లాతో అనుబంధం
'ప్రజాశక్తి' తిరుపతి ఎడిషన్ ప్రారంభోత్సవంలోనూ..
వామపక్ష ఉద్యమానికి తీరని లోటు
జిల్లావ్యాప్తంగా సిపిఎం శ్రేణుల నివాళి



'ప్రజాశక్తి' తిరుపతి ఎడిషన్ ప్రారంభోత్సవంలో..

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, యంత్రాంగం

సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి సిపిఎంకి తీరని లోటని సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. దేశంలో రాజకీయాల్లో ప్రత్యామ్నాయం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. విద్యార్థి సంఘం నుంచి అంచెలంచెలుగా ఎదిగి ఆల్ ఇండియా కార్యదర్శిగా ఎన్నికయ్యారని అన్నారు. తాను విద్యార్థి సంఘంలో పనిచేసినప్పుడు అనేక సందర్భాల్లో ఏచూరితో విద్యార్థి రంగంలో ఉన్న సమస్యలపై చర్చించడం జరిగిందని, ఆయన క్లాసులు విన్నానని అలాగే మొట్టమొదటిసారిగా సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత ఏచూరిని కలవడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. దేశంలో మతోన్మాదశక్తులు పెరుగుతున్న సందర్భంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటానికి పిలుపునిచ్చిన గొప్ప వ్యక్తి అన్నారు.

ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు

పుంగనూరు: భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి మృతి సిపిఎంకి తీరని లోటు అని ఆ పార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో సీతారాం ఏచూరి చిత్రపటం ఏర్పాటు చేసి గురువారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు గుప్త పుంగనూరు పట్టణ నేతలు మురళి, పుంగనూరు, చౌడేపల్లి మండలాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సిపిఎం దిగ్గజం మృతి బాధాకరం : సజ్జాద్ భాష

సిపిఎం దిగ్గజం భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మృతి బాధాకరమని ప్రియాంక సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సజ్జద్ బాష అన్నారు. ఆయన మృతిపై తీవ్ర సంతాపం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ అయినా సిపిఎం కేంద్ర కార్యదర్శి మృతి చాలా బాధాకరమన్నారు. సీతారాం ఏచూరి పేదలు, కార్మికుల కోసం పోరాటాలు నిర్వహించి గొప్ప నాయకుడని, ఇప్పుడున్న యువత వారిని ఆదర్శంగా తీసుకొని పోరాటాలు చేయాలన్నారు.

ఆ వెలుతురు లేని చోట...
ఓ ధిక్కారం అవసరమైన చోట...
బానిసత్వం స్వేచ్ఛగా వర్ధిల్లుతున్న చోట..
ఎరుపెక్కిన పాటలా..
ఎగురుతున్న అరుణ పతాకంలా..
ఎత్తిన పిడికిలిగా లోకనా..నీ నవ్వు..
నీ చరిత్ర నిలిచిపోతుంది...
లాల్ సలామ్ సీతారాం ఏచూరి..

పేదల ఆయుధం ప్రజాశక్తి : ఏచూరి

దళిత పీడిత ప్రజల కోసం ప్రజాశక్తి ఉందని, ప్రతి పేదవాని ఆయుధం ప్రజాశక్తి అని సిపిఎం జాతీయ నేత సీతారాం ఏచూరి అన్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తరువాత 2001, ఆగస్టులో తిరుపతి ఎడిషన్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులు, ఇక్కడి పేదల సమస్యలపై ఇక్కడి 'ప్రజాశక్తి' లోతుగా విశ్లేషించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి కథనాలను ఇవ్వాలని సూచించారు. అప్పటి సమాచార శాఖ మంత్రి డాక్టర్ శివప్రసాద్ ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించగా, సుందరయ్య తొలుత తీసుకొచ్చిన పేపర్ ప్రింటింగ్ యంత్రాన్ని ఏచూరి ప్రారంభించారు.

– ఎన్‌సిఎ, సిసిఎ చట్టాలకు వ్యతిరేకంగా తిరుపతిలో పాల్గొని బిజెపి మతతత్వాన్ని, ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ దేశానికి వినాశక మతతత్వ విధానాలను బిజెపి తీసుకొస్తుందని, హిందూ ముస్లిం కలయికను దెబ్బతీసే కుట్ర పన్నుతుందని, అందరూ ఐక్యంగా కులమతాలకు అతీతంగా బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు.

– 2013, ఏప్రిల్ 28న తిరుపతి ఎస్‌వి హైస్కూల్లో జరిగిన ఉమ్మడి రాష్ట్ర యుటిఎఫ్ కార్యవర్గ సమావేశాలు మూడు రోజుల పాటు జరిగాయి. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రతి పేదవానికి విద్య అందించాలని పుస్తకాన్ని విడుదల చేశారు. – 1992లో యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాష్ట్రస్థాయి సదస్సు ఎస్వీయూ ఆడిటోరియంలో జరిగింది. ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ స్థాయి హోదాలో అప్పట్లో హాజరయ్యారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏ విధంగా పోరాడాలన్నది దిశానిర్దేశం చేశారు. అప్పటి వీసీ రామ్మూర్తితో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



పౌరసత్వ సభలో...

అప్పుల బాధతో రైతు మృతి



నారాయణరాజు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి- కార్వేటినగరం: అప్పుల బాధతో ఓ రైతు పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన కార్వేటినగరం మండల పరిధిలోని గాజులకండ్రి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గాజులకండ్రిగ గ్రామానికి చెందిన రైతు నారాయణరాజు (52) గత కొన్నేళ్లుగా బెల్లం వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తనకున్న ఎకరం పొల్లంలో పండిచే చెరకుతోపాటు రైతుల నుంచి చెరకును సేకరించి గానుగ ద్వారా బెల్లం తయారు చేసి బెల్లం వ్యాపారం చేసేవాడు. దీని కోసం రూ.25లక్షల వరకు అప్పు చేశాడు. వ్యాపారంలో నష్టం రావడంతో తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేక సోమవారం వ్యవసాయ పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు హుటాహుటిన తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్యచికిత్సలు పొందుతూ గురువారం మరణించారు. మృతునికి భార్య, ఒక కొడుకు, కూతురు ఉన్నారు. నారాయణరాజు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించాడని అటువంటి వ్యక్తి చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని గ్రామస్తులు సోకసంద్రంలో మునిగిపోయారు.

వక్ఫ్ చట్టం సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి



గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న ముస్లిం, మైనార్టీ మత పెద్దలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎన్‌డిఎ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని ఎస్‌డిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యూసుఫ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గాంధీ విగ్రహం ఎదుట ముస్లిం, మైనార్టీ పెద్దలు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. యూసుఫ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూములను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికే ఈ చట్టం తీసుకువచ్చారని అన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం పెద్దలు దానంగా ఇచ్చి వాటి బాగోగులు చూసుకోవడానికి ముస్లిం మతపెద్దలకు అప్పచెప్పి అవి అన్యాక్రాంతం కాకుండా చేశారు కానీ ఆ భూములు ప్రభుత్వానివి కావని అన్నారు. ప్రస్తుతం ఎన్‌డిఎ ప్రభుత్వం కేవలం మతపిచ్చితో ముస్లిం వ్యతిరేక బిల్లులను పార్లమెంట్‌లో అమోదించుకోవాలని చూస్తుంటే చూస్తూ ఊరుకోమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లుని చట్టం కాకుండా, ముస్లిం మైనారిటీల హక్కులను కాపాడాలని, అలాగే వారి మత స్వేచ్ఛ, వారి మనోభావాలని భారత ప్రభుత్వం గౌరవించేలా, చర్యలు తీసుకోవాలని తెలిపారు. పట్టణ కార్యదర్శి తోఫిక్ కరీం, అబ్దుల్ రెహమాన్, నూరుద్దీన్, అసిఫ్, అబ్దుల్ రెహమాన్, ముస్లిం, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఉచిత కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి- శాంతిపురం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కుప్పం నియోజకవర్గంలో కంటి సమస్యలు పరిష్కారం కోసం వృద్ధులకు, కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి కూడా ప్రభుత్వమే ఉచితంగా చేసే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించినట్టు కలెక్టర్ తెలిపారు. కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పిఎస్.మునిరత్నం మాట్లాడుతూ గత నెల ఆగస్టు 24వ తేదీన శాంతిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో 575మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 338 మందికి కంటి అద్దాలను వైద్యులు సూచించారు వారికి నేడు ఉచితంగా కంటి అద్దాలను అందించామని తెలిపారు. కార్యక్రమంలో కడ పీడి వికాస్ మరమ్మత్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.ఆర్ సురేష్, కుప్పం మండల మాజీ ఎంపీపీ డాక్టర్ వి.వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ జనార్ధన్ రెడ్డి, చంద్రశేఖర్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

యానాదుల భూ సమస్యపై సర్వే



సర్వే చేస్తున్న డిప్యూటీ కలెక్టర్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: యానాదుల భూసమస్యలపై సర్వే చేపట్టాలని డిప్యూటీ కలెక్టర్ భవాని తెలిపారు. గురువారం మండలంలోని మొగిలి రెవెన్యూలో యానాదుల భూములను అగ్రవర్ణ కులస్తులు ఆక్రమించుకుని అక్రమంగా పట్టాలు చేసుకుంటున్నారని యానాదులతోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు రెండు రోజుల క్రితం చిత్తరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్ సబంధిత భూముల్లో సర్వే చేపట్టాలని డిప్యూటి కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గురువారం డిప్యూటి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే సర్వే చేపట్టాలని మండల సర్వేయర్ లావణ్యను ఆదేశించారు. ఈ భూములపై పూర్తి సర్వే నివేదికలను తయారుచేసి, ఎంత భూమి ఆక్రమణలకు గురైందో తెలిపాలన్నారు. ప్రభుత్వ భూముల్లోకి ఎవరూ ఆక్రమంగా చొరబడకూడదని అలా చేస్తే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సర్వే పూర్తి అయిన తరువాత అధికారులతో చర్చించి యానాదులకు న్యాయం చేస్తామని డిప్యూటి కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాంచీవరం సురేంద్ర, బంగారు మురళి, యానాదులు పాల్గొన్నారు.

45 రోజుల్లో సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్



ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం మండలాభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య కుటుంబసంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుప్పం డివిజన్ స్థాయిలో ఒక ప్రత్యేక సర్వే ద్వారా రక్తపోటు, మధుమేహం, లివర్, కిడ్నీ, అంగవైకల్యం ఉన్న వ్యక్తుల వివరాలు సేకరించాలని సూచించారు. సచివాలయ స్థాయిలో ఏఎన్‌ఎం ఎంఎల్‌హెచ్‌పిలతో కలిసి 45 రోజులలో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సర్వే మూలంగా వ్యాధిగ్రస్తుల వివరాలు సేకరించి ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ద్వారా చికిత్సలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వేకు సంబంధించిన పరకరాలు అందచేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి ఆదేశాలు జారీ చేశారు. కడా ప్రతేక అధికారి వికాస్ మర్మాత్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ప్రభావతిదేవి, డిఐఓ డాక్టర్ హనుమంత రావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డిపిఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నష్టపోయిన వారికి భూములు ఇవ్వాలి

భూములు పరిశీలించిన సిఐటియు బృందం



ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: బోయకొండ అభివృద్ధి పేరుతో పేదల ఇల్లు, షాపులు, భూములు దౌర్జన్యంగా తీసుకున్నారని, నష్టపోయిన వారికి న్యాయం చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు బృందం బోయకొండ కింద భూములు పరిశీలించారు. అనంతరం సిఐటియు నాయకులు వాడ గంగరాజు, గిరిధర్ గుప్తాలు మాట్లాడుతూ గత ప్రభుత్వం బోయకొండ అభివృద్ధి పేరుతో చేసిన దుర్మార్గం అంతా ఇంతా కాదు అన్నారు. కొంతమంది అధికారులు దళారులుగా మారి పేదలకు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. ప్రత్యామ్నాయం చూపించకుండా ప్రజలను ఇళ్లు, షాపులు, భూములను లాక్కోవడం దారుణమన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం అన్ని రకాల నష్టపరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారుల తప్పిదం వలన దేవస్థానం, పేదలకు మధ్యగొడవ పెట్టే విధంగా వ్యవహారం నడిపారని దీనివల్ల నిరంతరం దేవస్థానం అధికారులతో ఘర్షణలు పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ జిల్లా అధికారులు వెంటనే స్పందించి భూసమస్యలను సమగ్రంగా సర్వే చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వరద బాధితులకు కూరగాయలు వితరణ




వికోట నుంచి కూరగాయలు

ప్రజాశక్తి- వీకోట: విజయవాడ వరద బాధితులకు వీ కోట వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో లారీ లోడ్డు కూరగాయలను గురువారం పంపారు. స్థానిక పూలమార్కెట్, మొబైల్ ట్రేడింగ్ దుకాణదారులు సహకారంతో స్థానిక వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ వారు సేకరించిన తొమ్మిది రకాల కూరగాయలను లారీ లోడ్‌ను మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ ప్రాంతాన్ని వరదలు ముంచి వేసిందని ప్రజలు తినడానికి తిండి, తాగడానికి నీరు లేక అల్లాడుతున్న విషయాన్ని గ్రహించి మానవతా దృక్పథంతో తమ వంతు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత మంది తమ దాతృత్వాన్ని చాటుకుని తోటి మనుషులకు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. పలమనేరు మార్కెటింగ్ కార్యదర్శి సంజీవ్ కుమార్, చిత్తూరు ఏడీ పరమేశ్వరన్, మార్కెటింగ్ ట్రేడర్లు, దుకాణ యజమానులు పాల్గొన్నారు.

రూ.1.50లక్షలు సాయిశ్రీచైతన్య కళాశాల విరాళం

గంగవరం: విజయవాడలో సంభవించిన వరద బీభత్సం వలన ఇబ్బందులు పడుతున్న వరద బాధితులకు సహాయార్థంగా మండలంలోని సాయి శ్రీచైతన్య జూనియర్ కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, అధ్యాపకులు సేకరించిన రూ. 1.50 లక్షల విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపాలని కోరుతూ చెక్కును ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి కళాశాల యజమాన్యం గురువారం అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య సభ్యులు ఎంవిఆర్. రెడ్డి, ప్రమోద్, కిషోర్‌లను ఎమ్మెల్యే అభినందించారు.



ఎమ్మెల్యేకు చెక్కు అందిస్తున్న దాతలు

వరద బాధితులకు ఆర్థిక సాయం

కుప్పం టౌన్: కుప్పం పట్టణంలోని పలువురు నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, చిరు వ్యాపారులు, మహిళా సంఘాలు, సామాన్య ప్రజలు వరద బాధితులకు అండగా తమ వంతు సాయాన్ని అందజేస్తున్నారు. ఈకార్యక్రమంలో కుప్పంలోని చెందిన ఇంజనీరింగ్ కళాశాల తరుపున రూ.2 లక్షలు, లయన్స్ క్లబ్ తరపున రూ.30వేలు, చిరు వ్యాపారులు తమ వంతుగా రూ.25 వేలు సాయాన్ని ప్రకటించారు.

ఆంధ్రా ఫిష్ రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: మత్సశాఖ సహకారంతో వెంకటేష్ స్థానిక ఆర్‌టిసి వన్‌డిపో సమీపంలో ఏర్పాటు చేసిన ఆంధ్రా ఫిష్ రెస్టారెంట్ గురువారం చిత్తూరు ఎంఎల్‌ఏ గురజాల జగన్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమానిక వెంకటేష్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతికి అందుబాటులో ఉంటే ధరలతో ఆంధ్రా ఫిష్ రెస్టారెంట్‌లో రుచికరమైన వివిధ రకాల చేపల పులుసు, ఫ్రై అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రత్యేకం సంగటి అందించనున్నట్లు తెలిపారు. చిత్తూరు పట్టణ, గ్రామీణ ప్రాంత వాసులు ఆంధ్రాఫిష్ రెస్టారెంట్‌కు విచ్చేసి ఆశ్వీదరించాలని కోరారు.

'కార్పొరేట్ స్థాయికి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి అభివృద్ధి చేస్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. గురువారం ఆసుప్రతి ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసాయి కేఫ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా ఆసుప్రతికి రోజూ వందలాది మంది రోగులు, వారి బంధులు వస్తుంటారని, అంతేకాకుండా డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బందికి విరామ సమయంలో ఉపసమనం కోసం టీ, స్నాక్స్ దుకాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలోనే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మేయర్ అముద, డిప్యూటి మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, మాజీ మేయర్ కఠారి హేమలత, వసంత్‌కుమార్, అపోలో ఆసుపత్రి ఇన్‌ఛార్జి నరేష్ కుమార్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బిఎస్. కన్నన్ ప్రభుత్వ విద్యాసంస్థలో వ్యవస్థాపకులు బిఎస్.కన్నన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చెక్కులను, సైకిళ్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులు సైతం ఉన్నత విద్యను అభ్యసించాలనే ఉద్యేశంతో బిఎస్.కన్నన్ పాఠశాల, కళాశాలను నిర్మించడానికి స్థలం కేటాయించి ఎందరికో ఆదర్శవంతంగా నిలిచారని అన్నారు. కళాశాల నిర్మాణానికి తన సొంత స్థలం కేటాయించి జూనియర్ కళాశాలను నిర్మించి నేడు ఎంతో మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా చేశారని అన్నారు. ఈ కళాశాలను పూర్వ విద్యార్థి పూల సుబ్రహ్మణ్యం వంటి వారు అభివృద్ధి చేయడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కఠారి హేమలత, కళాశాల ప్రిన్సిపల్, పాఠశాల హెచ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌ఓ ప్లాంట్ పెట్టారు.. కరెంట్ కనెక్షన్ మరిచారు..

ప్రజాశక్తి -సదుం

మండల పరిధిలోని అమ్మగారిపల్లి గ్రామపంచాయతీ కలకటవారిపల్లి గ్రామ సచివాలయం ఎదుట గత వైసిపి ప్రభుత్వం రూ.5లక్షలతో ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.. అయితే అంత ఖర్చు చేసిన ఏర్పాటు చేసిన ప్లాంట్‌కు విద్యుత్ కనెక్షన్, కరెంట్ మీటర్ ఏర్పాటు చేయడం మాత్రం మరిచారు.. దీంతో అన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైంది గ్రామస్తుల పరిస్థితి లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసి వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారింది..

గ్రామంలోని ప్రజలందరికీ శుద్ధమైన తాగునీటిని అందించాలని గత ప్రభుత్వం అప్పట్లో ఒక్కొక్క ఆర్‌ఓ ప్లాంట్‌కు రూ.5 నుంచి 10లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే మండలంలోని అమ్మగారిపల్లి పరిధిలో గంగచెరువు మొరవ వద్ద ఒకటి, గ్రామ సచివాలయం వద్ద మరో ఆర్‌ఓ ప్లాంట్‌ను మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేదుల మీదుగా ఆడంబరంగా ప్రారంభించారు. కానీ.. సచివాలయం ఎదుట ఉన్న ఆర్‌ఓ ప్లాంట్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండానే, నీటి శుద్ధిలేకుండానే పంచాయతీ అధికారులు ప్లాంట్‌ను మూతవేసేశారు. ఇక రెండో ప్లాంట్ అయిన గంగచెరువు కట్ట వద్ద ఉన్న ఆర్‌ఓ ప్లాంట్ అప్పుడప్పుడు ప్రజలకు శుద్ధనీటిని అందిస్తున్నా.. ఎప్పుడు ఆర్‌ఓ ప్లాంట్ అందుబాటులో ఉంటుందో.. ఎప్పుడు తాగునీరు అందిస్తారో.. తెలీని పరిస్థితి.. దీంతో లక్షలు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన యంత్రాలు, నీటి శుద్ధి కోసం తెచ్చిన మినరల్స్ వంటి పదార్థాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి.. దీంతో గుండ్లూరువారిపల్లి, బందారపల్లి, కలకటవారిపల్లి ప్రజలు శుద్ధతాగునీటి కోసం సదుం హెడ్ క్వార్టర్స్‌లోని ఆర్‌ఓ ప్లాంట్‌ను ఆశ్రయిస్తున్నారు. లేకుంటే డబ్బులు పెట్టి వాటర్ క్యాన్లు తెచ్చుకుంటున్నారు..ఇకనైనా అధికారులు స్పందించి ఆర్‌ఓ ప్లాంట్‌ను వాడుకలోకి తీసుకొచ్చి ప్రజలకు శుద్ధతాగునీటిని అందించాలని కోరాతున్నారు





వాడుకలో లేక నిరుపయోగం మారిన రక్షిత మంచినీటి పథకం వాటర్ ప్లాంట్

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభిస్తాం..

- టిప్పు సుల్తాన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి

ఆర్‌ఓ ప్లాంట్ నడపడానికి 3 పేస్ విద్యుత్ లైను అవసరముంది. పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయంకు రైతు భరోసా కేంద్రానికి కరెంట్ కనెక్షన్ లేకపోవడంతో పాత పంచాయతీ కార్యాలయం నుంచి కనెక్షన్ తీసుకున్నాం. ఆర్‌ఓ ప్లాంట్‌కు కరెంట్ కనెక్షన్‌కు సంబంధించి విద్యుత్తు అధికారులతో చర్చించి కనెక్షన్ ఏర్పాటు చేసి శుద్ధనీటిని ప్రజలకు అందించేలా చర్యలు తీసుకుంటాం.

విషయం మా దృష్టికి రాలేదు..

- ఖాదర్ ఇలాహి, ఎస్‌పిడిసిఎల్ ఏఈ

పంచాయతీ పరిధిలో ఆర్‌ఓ ప్లాంట్స్‌కు అవసరమైన కరెంట్ కనెక్షన్ ఇవ్వాలని ప్రతిపాధనలు మా దృష్టికి రాలేదు. విద్యుత్ మీటర్ ఏర్పాటు, కనెక్షన్ అవసరం గురించి మాతో సంప్రదించలేదు.. పంచాయతీకి అవసరమైన విద్యుత్ లైన్ల ప్రతిపాదనలను అధికారులు మా దృష్టికి తెస్తే కచ్చితంగా విద్యుత్ కనెక్షన్ అందిస్తాం..

మందుబాబుల అడ్డాగా బడి ప్రాంగణం

మూతలేని మురుగు కాలువతో ప్రమాదాలు

చర్యలు తీసుకోవాలంటున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి- సోమల

మండల కేంద్రమైన సోమల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద మురుగునీటి కాలువపై మూత లేకపోవడం వల్ల తరచూ విద్యార్థులు కాలువలో పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం పాఠశాలకు 60 మందికి పైగా విద్యార్థులు హాజరవుతారు. అయితే పాఠశాల లోపలికి వెళ్లే దారిలో మురుగునీటి కాలువపై ఎలాంటి మూత లేకపోవడంతో విద్యార్థులు ఆడుకునే సమయంలో కాలువలో పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పంచాయతీ వారు వెంటనే కాలువపై మూత ఏర్పాటు చేసి విద్యార్థులు ప్రమాదాలకు గురికాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు.


మందుబాబులు తాగి వదిలి వెళ్ళిన మద్యం సీసాలు

మందు బాబులకు అడ్డాగా పాఠశాల పరిసరాలు..

మండల కేంద్రమైన సోమల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో రాత్రి వేళల్లో మందుబాబులు చీకటిగా ఉన్న పాఠశాల ప్రాంతాన్ని ఎంచుకొని అక్కడే మద్యం తాగుతూ మందు బాటిల్లు అక్కడే పడేసి వెళుతున్నారు. ఒక్కోసారి మద్యం సీసాలను పగుల కొట్టి వదిలివేయడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు గాజు పెంకులు గుచ్చుకొని గాయాల పాలవుతున్నారు. ఇకనైనా పంచాయతీవారు స్పందించి పాఠశాల సమీపంలో రాత్రి వేళల్లో కాంతివంతమైన లైట్లు బిగించి మందుబాబులు బడి ప్రాంగణంలోకి రాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అభివృద్ధి చేద్దాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలోని పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కళాశాల ప్రణాళిక, అభివృద్ధి కమిటీ మొదటి సమావేశానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కమిటీ అధ్యక్షులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభకు పట్టంకట్టిన సుదీర్ఘ చరిత్ర కలిగిన చిత్తూరు నగరంలోని పివికేఎన్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. కళాశాల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపైన కమిటీ సభ్యులతో చర్చించారు. ఎంతోమందికి విద్యాబోధన చేసి వారి ఉన్నతికి పట్టుకొమ్మల నిలిచిన పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను భవిష్యత్తులో చిత్తూరు జిల్లాకే తలమానికంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సెక్రటరీ ఎన్‌పి. రామకృష్ణ, కళాశాల కమిటీ అధ్యక్షురాలు ప్రిన్సిపల్ జీవనజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ మీరా సాహెబ్, సభ్యులు గురజాల చెన్నకేశవులు నాయుడు, పార్థసారథి, ఎన్.చంద్రశేఖర్, అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.

పశుపోషణపై అవగాహన


రైతులకు పశు వైద్య మందులను అందజేస్తున్న బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి- సోమల: పశు పోషణలో మెలకువలను పాడి రైతులు తెలుసుకొని పాల దిగుబడి పెరిగే విధంగా శాస్త్రవేత్తల సూచనలను పాటిస్తూ ఆర్థికంగా లబ్ధి పొందాలని జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు బాలసుబ్రమణ్యం కోరారు. మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామపరిధిలోని మల్లప్పగారిపల్లె గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 153 పశువులకు వైద్యం అందించగా అందులో 60 దూడలకు నట్టల నివారణ మందు, లివర్ టానిక్ తాగించడం, 21 పశువులకు గర్భకోస వ్యాధుల చికిత్సను అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సోమల పశు వైద్యశాల ఉప సంచాలకులు శ్రీనివాసులు నాయుడు, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచర్ల మండలాల పశు వైద్య అధికారులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

'శుభ దిన్ తిథి' భోజనం స్ఫూర్తిదాయకం


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న హరిత, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: పుట్టినరోజు, వివాహ వేడుకలు వంటి ప్రత్యేక శుభ తిథులలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు విందు భోజనం, అల్పాహారం అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన శుభదిన్ తిథి భోజనం కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని డీఎం పురం ఉన్నత పాఠశాల హెచ్ఎం కేశవులు అన్నారు. గురువారం ఆ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సాంఘీకశాస్త్రం ఉపాధ్యాయురాలు కే.హరిత తన కుమారుడు పునీత్ జన్మదిన వేడుకను పురస్కరించుకుని 155మంది విద్యార్థులకు విందు భోజనం అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ తల్లిదండ్రులు, యువత, గ్రామస్తులు, దాతలు అధికారులకు తమ దాతృత్వాన్ని చాటుకోవడానికి శుభదిన్ తిథి ఒక సువర్ణ అవకాశమన్నారు. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద పిల్లలకు అండగా నిలవాలని కోరారు. అనంతరం దాత హరిత మాట్లాడుతూ తమ దాతృత్వాన్ని చాటుకోవడానికి ప్రభుత్వం ఇలాంటి అవకాశాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



ప్రజాశక్తి- కుప్పం రూరల్: కుప్పం మండలం అడవి బూదుగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకటనాగేశ్వరరావును తోటి ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వ్యక్తి చిత్తూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వెంకటనాగేశ్వరరావు సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - శాంతిపురం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బెంగళూరుకు శంకర్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో 145 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 77 మంది కంటి శస్త్ర చికిత్సకు ఎంపికయ్యారు. గురువారం జిల్లా వైద్యాధికారిని డాక్టర్ ప్రభావతి దేవి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు, జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ అర్పిత వైద్యశిబిరాన్ని పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవలు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంటి ఆపరేషన్ల కొరకు ఎంపికైన వారికి బెంగళూరులోని శంకర్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్‌లో నిర్వహిస్తారని శాంతిపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ప్రసాద్ తెలిపారు.

లాయల్ టెక్స్ టైల్స్‌ను తెరవాలి: సిఐటియు

ప్రజాశక్తి - గూడూరు టౌన్: నాయుడుపేట మండల పరిధిలోని మేనకూరు సెజ్‌లో లాకౌట్ ప్రకటించిన లాయల్ టెక్స్‌టైల్ పరిశ్రమను తెరచి, కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని వారికి బాసటగా గూడూరు సిఐటియు నిలిచింది. ఈ మేరకు గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు వినతిపత్రం అందజేశారు. 600 మంది కార్మికులు పనిచేస్తున్న పరిశ్రమను ఉన్నపళంగా మూసివేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్, సురేష్, చంద్రయ్య, అడపాల ప్రసాద్ పాల్గొన్నారు.

టి పుత్తూరులో పొలంబడి



ప్రజాశక్తి- తవణంపల్లి: మండలంలోని టి పుత్తూరు గ్రామంలో మేలైన యాజమాన్య పద్ధతులు పొలంబడి కార్యక్రమాన్ని చిత్తూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.ఉమా ప్రారంభించి రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె వేరుశనగలో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. అలాగే విత్తన శుద్ధి, తెగుళ్ల నివారణ, జొన్న, మొక్కజొన్న పంటలలోల రసం పీల్చే పురుగుల నివారణ గురించి తెలిపారు. జీవామృతం, నీమ్ అస్త్రం తయారీ విధానాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జి.ప్రవీణ్, గ్రామ ఉద్యాన సహాయకులు శ్రీధర్, సేంద్రియ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు గురువారం తెలుగు సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు తులసీనాథం నాయుడు పెద్దబాల శిక్ష, బొమ్మల భారతం, భాగవతం, రామాయణం, పంచతంత్ర నీతి పద్యాలు, నీతి కథలు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఈ పుస్తకాలను రోజులు ఒక గంట సమయం కేటాయించి చదవాలన్నారు. నీటికథలు, పద్యాల పఠనంతో బాల్యాన్ని తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ మధుసూదన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టండి

- విద్యార్థుల ఆందోళన - రోడ్డుపై బైఠాయింపు



ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు–రామసముద్రం, మూలబాగల్ వైపు వాహనాలు వెళ్లాలంటే గుంతల రోడ్లలో కష్టంగా ఉందని బీసీ సంఘ నాయకులు కృష్ణమూర్తి, బిజెపి నేత అయూబ్ ఖాన్ తెలిపారు. పట్టణంలోని ఎన్ఎస్. పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందున్న రహదారిపై విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి గురువారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రహదారిలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేవారు, కళాశాలకు వచ్చే విద్యార్థులు నిత్యం తిరుగుతుంటారని, రహదారులు మొత్తం గుంతలమయం కావడంతో వాహన చోదకులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

జగన్‌ను కలిసిన కుమార్ రాజా

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వైసిపి పాలఏకిరి విభాగం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ఎంబి.కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ గురువారం విజయవాడలో వైసిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను రాష్ట్ర పాలఏకిరి విభాగం అధ్యక్షుడుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోపాటు బంగారుపాళ్యం మండలానికి చెందిన వైసిపి నాయకులు కామరాజు, శ్రీనివాసులు, మహేంద్ర పాల్గొన్నారు.



రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన

అధికారుల తీరు పట్ల ఆందోళన


తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు, బాధితులు

ప్రజాశక్తి - వీకోట: మండలం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా గురువారం వీ కోట మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ నాయకుల ఆధ్వర్యంలో బాధితులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి.మునిరత్నం, మణి, పార్థసారథి మాట్లాడుతూ పెద్ద బరినేపల్లి రెవెన్యూ పరిధిలోని జంగంగురువే పల్లి గ్రామానికి చెందిన రియాజ్ భార్య ఆరిఫాకు సర్వే నెంబర్112/1ఎ లో ఒక 1. 80 సెంట్లు భూమి సాగులో ఉండగా 0.96 సెంట్లు ఆన్లైన్లో నమోదు చేసి మిగిలిన భూమిని వదిలేసారని తెలిపారు. అదేవిధంగా పరీద్ భాషా భార్య ఫాతిమా బేగంకు చెందిన సర్వే నెంబర్ 113/1డిలో 1 ఎకరా భూమి సాగులో ఉన్నప్పటికీ 0.83 సెంట్లు ఆన్లైన్లో చూపి మిగిలిన 0.17 సెంట్లు భూమిని నమోదు చేయలేదని ఇలా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన అర్హులు భూములు కోల్పోవల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా బసిరుద్దీన్‌కు చెందిన 0.94 సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేష్ అనుభవిస్తుంటే న్యాయం చేయాలని బాధితుడు కార్యాలయాలు చుట్టూ తిరిగినా స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సుబ్బమ్మ, వినోద్, మాట్లాడుతూ మండలంలో రైతులు భూములు రీసర్వే చేసినప్పుడు అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించి అసలైన లబ్ధిదారుల భూములను వేరే వాళ్ళ పేరుమీద నమోదు చేసి చేతులు దులుపుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి భూములను సర్వే చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సాంబశివ, టి.మునిరత్నం, నాగార్జున, అన్నపూర్ణ, సరస్వతి, భూదేవి, ఆనంద్, బాధితులు పాల్గొన్నారు.

ఖాతాదారుల సేవే సప్తగిరి గ్రామీణ బ్యాంకు లక్ష్యం

బ్యాంకు చైర్మన్ ఏఎస్ఎన్ ప్రసాద్

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు శాఖను నూతన భవనంలోకి మార్చి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ఏఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు ఖాతాదారులు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తమ బ్యాంకులో కూడా ఫోన్ పే, గూగుల్ పే వంటి యూపీఐ సేవలు అందజేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా మహిళా సంఘాలకు రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు, ఉన్నత విద్యలు చదివే వారికి విద్య రుణాలు, హౌసింగ్ లోన్ల అందజేస్తున్నామని, ఖాతాదారులు తక్కువ వడ్డీతో తాము అందిస్తున్న ఈ సేవలను సద్వినియం చేసుకోవాలని కోరారు. జనరల్ మేనేజర్ ప్రభాహరణ్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగబ్యాంకులతో సమానంగా సప్తగిరి గ్రామీణ బ్యాంకు కూడా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకొని ఖాతాదారులకు సేవలను అందిస్తోందని ముఖ్యంగా ఆన్లైన్ సేవలు అందుబాటులోకి రావడంతో తమ బ్యాంకు ఖాతాదారులకు మరింత చేరువైందని ఇది ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. రీజనల్ మేనేజర్ ప్రకాష్ రత్నబాబు మాట్లాడుతూ దేశంలోని 25 వేల కోట్ల టర్నోవర్తో సప్తగిరి గ్రామీణ లావాదేవీలు నిర్వహిస్తుందని అన్నారు. కందూరు బ్యాంకు మేనేజర్ హరిహర ప్రసాద్ మాట్లాడుతూ కందూరు బ్రాంచ్‌లో ఏడాదికి 95కోట్ల రూపాయల లావాదేవీలు నిర్వహిస్తున్నామని ఇవి మరింత పెరిగి 100కోట్ల రూపాయల చేరువకు చేరుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వెంకన్న బాబు, దిలీప్ కుమార్, శ్రీనివాస సాహు, మెసెంజర్లు రత్నయ్య, ముని శివకుమార్, 300 మందికి పైగా ఖాతాదారులు ప్రజలు హాజరయ్యారు.


నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ ప్రసాద్

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవం

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మా వేడుక కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా ఎంపీడీవో నారాయణ, ఏసిడిపిఓ అమరజ్యోతి పాల్గొన్నారు. కిశోర బాలికలు ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, జంక్ ఫుడ్ తీసుకోరాదని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే పౌష్టికాహారం తప్పకుండా సేకరించాలని గర్భవతులు, బాలింతలు ఆకుకూరలు పోషక విలువలు కలిగిన గుడ్లు తీసుకుంటూ జాగ్రత్త వహించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ హరిత, ఈఓపిఆర్డి లక్ష్మీదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి : ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ మాధవీలత ఆధ్వర్యంలో తీర్థం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో గురువారం పౌష్టికాహార మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. హెచఈ కమలమ్మ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

విజయపురం: మండలంలోని గంగమాంబాపురం పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం పోషన్ మాసోత్సవాలు నిర్వహించారు. సిడిపిఓ కృష్ణవేణి పాల్గొని మహిళలకు పౌష్టికాహారం ఆవశ్యకతను, సైబర్ నేరాల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. సూపర్వైజర్ లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్త జమున, ఎంఎస్‌కె ప్రియాంక, హెచ్‌పి దివ్య, ఏఎన్ఎం రాధమ్మ పాల్గొన్నారు.


బైరెడ్డిపల్లిలో..


విజయపురంలో..

పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో



ప్రజాశక్తి- శాంతిపురం: అనికెర గ్రామ పంచాయతీ పరిధిలో డీప్ శానిటేషన్ డ్రైవ్ కింద జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్ గురువారం పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ, ముళ్ళ పొదలు తొలగించుట, ట్యాంకులు శుభ్రపరచుట, క్లోరినేషన్, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ నిర్వహణను పరిశీలించారు. ఈపనులలో సుమారు 20మంది కూలీలు పని చేస్తున్నారని, జెసిబి ద్వారా ముళ్ళ పొదలు, చెత్త దిబ్బలు తొలగింపు పనులు చేపట్టినట్లు తెలిపారు. మురుగు కాలువలకు 350 మీటర్లతో డ్రైన్‌లను నిర్మించాలని, జడ్పీ ఉన్నత పాఠశాల పరిసర ప్రాంతాల్లో లెవలింగ్ పనులు చేపట్టి ప్రహరీ గోడ నిర్మాణంకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓను ప్రజలు కోరారు. గ్రామస్తుల తెలిపిన సమస్యలపై ఎంపిడిఓ స్పందిస్తూ పై అధికారులకు ప్రతిపాదనలు పంపి మంజూరు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.జ్యోతి, ఇంఛార్జ్ విస్తరణాధికారి బిఆర్.రవి నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి

జిల్లా రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వర రాజు

ప్రజాశక్తి- కార్వేటినగరం: ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నగలపాటి నాగేశ్వర రాజు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమ కేసులు అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. పది రోజుల క్రితం విజయవాడలో వరద బాధ్యతలను స్వయంగా వెళ్లి మీకు నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తూ పది రోజులపాటు విజయవాడ కలెక్టరేట్లోనే మకాం వేసి వరద బాధ్యతలను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. ఎవరికి ఇబ్బంది లేకుండా తినడానికి భోజనం, పాలు నీరు, బిస్కెట్ ప్యాకెట్లు ఏర్పాటు చేశారన్నారు. సీఎం విజయవాడలోనే ఉంటూ జిల్లా కలెక్టర్లను, మంత్రులను ఎమ్మెల్యేలను అధికారులను పరుగులు తీయించి వరద బాధ్యతలకు ప్రతి ఒక్కరికి అన్ని సౌకర్యాలు కల్పించడంలో చంద్రబాబు నాయుడు ప్రజల మన్ననలను పొందారన్నారు. 74 సంవత్సరాలు వయస్సుగల చంద్రబాబు నాయుడు వరద నీటిలో దిగి నడిచి వెళ్లి లబ్ధిదారులను సమస్యలు అడిగి తెలుసుకున్న ఏకైక ముఖ్యమంత్రి అన్నారు. పంట నష్టం జరిగిన రైతులను కూడా కేంద్ర ప్రభుత్వానికి వివరించి ఆదుకోవడం జరుగుతుందన్నారు.

క్రైం న్యూస్

ఆశా కార్యకర్త అనుమానాస్పద మృతి

భర్తే చంపేశాడు అంటున్న మృతురాలి బంధువులు

ప్రజాశక్తి- పుంగనూరు: చౌడేపల్లి మండలంలోని పుదిపట్ల గ్రామపంచాయతీకి చెందిన ఆశా కార్యకర్త సరోజమ్మ (హేమ) బుధవారం రాత్రి అనుమానాస్పదంగా పుదిపట్ల జిల్లా పరిషత్ పాఠశాల పశ్చిమ వైపు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందడాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని చెట్టుకు వేలాడుతున్న సరోజమ్మ మృతదేహాన్ని కిందికి దించారు. అప్పటికే అక్కడికి చేరుకున్న మృతిరాలి బంధువులు సరోజమ్మ ఒంటిపై ఉన్న రక్తగాయాలు, చెవి నుండి రక్తం కారుతుండటాన్ని చూసి ఆత్మహత్య కాదని, భర్త లక్ష్మిపతి హత్యచేసి చెట్టుకు వేలాడదీశాడని, హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ఆరోపించారు. అనంతరం మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆశా వర్కర్ మృతిపై సమగ్ర విచారణ చేయాలి: సిఐటియు



చౌడేపల్లి మండలం లద్దిగం పీఎస్సీలో పనిచేస్తున్న ఆశా వర్కర్ సరోజమ్మ బుధవారం రాత్రి చనిపోవడం బాధాకరమని, ఆమె మృతికి గురువారం ఆశ వర్కర్లందరూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వాడ గంగరాజు, గిరిధర్ గుప్తా, ఆ సంఘం జిల్లా కార్యదర్శి గంగ మాట్లాడుతూ సరోజమ్మ మృతిపై అనేక రకాల అనుమానాలు ఉన్నాయని, సమగ్ర విచారణ చేసి భర్తపై చర్యలు తీసుకొని సరోజమ్మ పిల్లలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతురాలు అక్క మాట్లాడుతూ రకరకాల పద్ధతుల్లో హింసిస్తూ మానసిక శోభకు గురిచేస్తూ చంపేశారని, తన చెల్లి మృతికి కారణమైన వ్యక్తిని శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి మరణాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ నిందితులకు శిక్షపడేలా చేయాలన్నారు.

ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని తిమ్మోజీ పల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిమోజిపల్లి గ్రామం దళితవాడకు చెందిన గోవిందయ్య భార్య జ్ఞాన సౌందర్య గురువారం ఉదయం వజ్రాల పుర బోయకొండ గంగమ్మ సమీపంలో పూడికతీత ఉపాధి పనులకు వెళ్లి తిరిగి ఇంటికి రాగా ఛాతిలో నొప్పి అని తెలిపింది. దీంతో కుటుంబ సభ్యులు బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది.

గుర్తు తెలీని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి- కుప్పం టౌన్



కుప్పం పట్టణంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు పట్టణ సీఐ జిటి నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తి కుప్పం పట్టణానికి చెందిన ఇద్దరి వ్యక్తులపై దాడికి పాల్పడి, బీర్ బాటిల్స్‌తో తనను తాను కొట్టుకోవడంతో తీవ్ర గాయాలు పాలైనట్లు తెలిపారు. వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు సీఐ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినవారు కుప్పం పోలీసులను 94409 00733 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. మృతుడి వివరాలతో పాటు అతని మరణానికి గల పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి -సదుం: పాలమంద గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దూరు, పెద్దమాదిగపల్లికి చెందిన వైసిపి, టిడిపి కార్యకర్తల మధ్య బుధవారం ఘర్షణ చోటు చేసుకుంది. సదుం ఎస్ఐ షేక్షావలి తెలిపిన వివరాల మేరకు.. పాలమంద గ్రామపంచాయతీ పెద్దూరు చెరువు కట్టమీదపై టిడిపి వైసిపి కార్యకర్తలకు మధ్య ఘర్షణ చోటు చేసుకుందని ఈ గొడవలో 12 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే పెద్ద మాదిగపల్లి, పెద్దూరు గ్రామాల్లో పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఘర్షణలో గాయపడి ఆసుపత్రిలో చిక్సిత పొందుతున్న వారిని గురువారం టిడిపి, వైసిపి నాయకులు పరామర్శించారు.



శాంతి భద్రతలు పాటించాలి: సిఐ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వినాయక నిమజ్జనంలో శాంతిభద్రతలు పాటించాలని సిఐ శ్రీనివాసులు కోరారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బంగారుపాళ్యం అ గ్రేట్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి పట్టణంలో రైట్ గేర్ ఎక్విప్మెంట్ ధరించి ఫుట్ మార్చ్, విసిబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరిగింది. సిఐ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం శాంతిభద్రతలు పాటించాలని, ఘర్షణలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, మల్లప్ప, హెడ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతోనే మామిడిలో అధిక దిగుబడి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మామిడి రైతులకు అధిక దిగుబడి పొందవచ్చుని జిల్లా వనరుల సహాయ వ్యవసాయ సంచాలకులు భాస్కరయ్య తెలిపారు. గురువారం డిఆర్‌సి తరపున మండలంలోని నేషనూరు గ్రామంలో మాజీ ఎంపిపి గంజి మాధవయ్య ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం జరిగింది. మామిడిలో చిగురు వస్తుందని, దాన్ని సంరక్షించుకుంటేనే మూడు నెలల్లో పిందెలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిక ఏడిఏ రమేష్, మండల వ్యవసాయ అధికారి కోదండయ్య, ఉద్యాన అధికారి సౌజన్య పాల్గొన్నారు.

శ్రీవారి మెట్టు వ్యాపారుల వినూత్న నిరసన

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: 'చెవిలో పువ్వు, నుదిటిపై నామాలు ధరించి, చేతిలో శ్రీవారి చిత్రపటంతో' శ్రీవారి మెట్టు వ్యాపారులు వినూత్నంగా నిరసన తెలిపారు. టిటిడి పరిపాలనా భవనం ఎదుట సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర ఆధ్వర్యంలో గత 23 రోజులుగా నిరసన దీక్ష కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, మధు, రామ్మూర్తి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు